క్లుప్తంగా

టోల్ బాదుడు విరమించుకోవాలి



వీరవాసరంలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

వీరవాసరం: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రోడ్ల అభివృద్ధి పేరుతో ప్రజలపై టోల్ టాక్స్ విధిస్తామని కలెక్టర్ల సమావేశంలో ప్రకటించా దాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకుడు జత్తిగ నరసింహ మూర్తి విజ్ఞప్తి చేశారు. వీరవాసరం తూర్పు చెరువు సెంటర్లో మంగళవారం నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వాన్ని మంచి మెజారిటీతో గెలిపించిన ప్రజలపై రోడ్ల ప్రవేటు భాగస్వామ్యం పేరుతో టోల్ ట్యాక్స్ విధించవద్దని కోరారు. ఇప్పటికే పన్నుల భారం పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనని ప్రభుత్వం టోల్ బాదుడు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లింగం సత్యనారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాయకుదురు విద్యార్థుల ప్రతిభ



రాయకుదురు హైస్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

వీరవాసరం: వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయకుదురు కు చెందిన విద్యార్థులు విజయం సాధించారని హెచ్ఎం కె.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. రానున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాల తరఫున వ్యాసరచన పోటీల్లో దూది అంజలికి ప్రథమ స్థానం, కోడి పావనికి తృతీయ స్థానం వచ్చిందని వివరించారు. అలాగే వక్తృత్వ పోటీల్లో పుచ్చకాయ వెన్నెలకు ప్రథమ స్థానం, జక్కంపూడి ప్రణవికి తృతీయ స్థానం వచ్చిందన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్ శల భవాని, సర్పంచ్ గెద్దం భారతీ తదితరులు అభినందించారు.

మహిళా చట్టాలపై అవగాహన



తుందుర్రులో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: బాల్య వివాహాలు చేసినా, వారికి సహకరించినా, మహిళలను వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా, వారిపై దాడులు చేసిన చట్టరీత్యా కఠిన శిక్షలు అమలులో ఉన్నాయని ఐసీడీఎస్ తాడేరు సెక్టార్ సూపర్‌వైజర్ కనకలక్ష్మి హెచ్చరించారు. భీమవరం మండలంలోని తుందుర్రులోని అంగన్ వాడీ సెంటర్‌లో మంగళవారం మిషన్ శక్తి 100 రోజులు పథకంలో భాగంగా మహిళా చట్టాలపై మహిళలు, తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది అన్నపూర్ణ, కనకదుర్గ, వజ్రకుమారి పాల్గొన్నారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం



కోమటిగుంటలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్ల: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని కోమటిగుంట సర్పంచ్ బోనం భాగ్యశ్రీ శివకుమార్ తెలిపారు. కోమటికుంట గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న చెత్త రహదారిపైకి రాకుండా జేసీబీతో తొలగించే పనులను మంగళవారం చేపట్టారు. గ్రామస్తులు ఎక్కడబడితే అక్కడ చెత్త వేయవద్దని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

భర్తపై భార్య దాడి

పాలకోడేరు: కుటుంబ కలహాల నేపథ్యంలో వేండ్ర అగ్రహారంలో భర్తపై భార్య దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. ఏఎస్సై మోహనరావు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కదలి మోహనరావు, లక్ష్మి భార్యభర్తలు. వీరిద్దరి గత కొంత కాలంగా గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం చిన్న విషయం పై ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. తీవ్ర కోపంతో భార్య ఇంట్లో ఉన్న కొడవలితో దాడి చేయడంతో భర్త మోహనరావుకు గాయలయ్యాయి. దీంతో స్థానికులు అతడిని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

గ్రామాల్లో విజృంభిస్తున్న జ్వరాలు

- సీజనల్ వ్యాధులపై బెంబేలెత్తుతున్న ప్రజలు
- పరిసరాల పరిశుభ్రతే మార్గమని వైద్యుల సూచన



బొండాడ అంగన్‌వాడీ సెంటర్లో చిన్నారులను పరీక్షిస్తున్న దృశ్యం



పెదఅమిరంలో ఫాగింగ్ చేస్తున్న దృశ్యం



కాళ్లలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కాళ్ల: వర్షాకాలం అంటే సీజనల్ వ్యాధులు ప్రబలుతాయనే విషయం అందరికీ తెలిసిందే. వర్షాకాలంలో ముఖ్యంగా జ్వరాలు జలుబు డయేరియాతో పాటు ఇతర సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడుతుంటారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో అన్ని గ్రామాల్లోనూ సీజనల్ వ్యాధులు వైరల్ ఫీవర్లు, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు కాచి చల్లార్చిన నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా చిన్నపిల్లలకు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీనికి తోడు పిల్లలు ఎక్కువగా వర్షంలో తడవడానికి, ఆటలాడడానికి ఇష్టపడుతూ ఉంటారు అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో విక్రయించే తినిబండారాలను ఎక్కువగా తింటూ ఉంటారు. ఇలాంటి అలవాట్ల వల్ల పిల్లలు త్వరగా అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

పారిశుద్ధ్య లోపంతో ఇబ్బందులు

జ్వరాలు ప్రబలడానికి ముఖ్య కారణం పారిశుద్ధ్య లోపం ఎక్కడ చూసినా డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వర్షం పడిన సమయంలో మురుగునీరు వర్షం నీరు కలిసి రహదారులపై ప్రవహిస్తుంది. కొన్నిచోట్ల ఇళ్లల్లోకి కూడా వర్షం నీరు మురుగనీరు కలిసి రావడం వల్ల వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎవరి కోసమో ఎదురు చూడకుండా ఎవరికి వారే ఇంటి వద్ద పరిసరాలలో మురుగు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

వర్షంలో జాగ్రత్తలు తప్పనిసరి

వర్షంలో తడవకుండా గొడుగులు, రెయిన్ కోట్లు వంటివి తప్పనిసరిగా వాడాలి. ఇంటి పరిసర ప్రాంతాల్లో కుండ పెంకులు, కొబ్బరిచిప్పలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలి. పిల్లలను బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే సాధ్యమైనంత వరకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని పేర్కొంటున్నారు. తాజాగా ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. నిల్వ ఉన్న ఆహారాన్ని ఏమాత్రం తీసుకోకూడదని హెచ్చరిస్తున్నారు. మాంసాహార తినుబండారాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలి. పరిసరాల పరిశుభ్రత పాటించాలి బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదు. అలాగే మలమూత్ర విసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకోవాలని వివరిస్తున్నారు. ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం



వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి. వర్షాకాలంలో మురుగు నీరు చెత్తాచెదారం ఎక్కువగా ఉన్నచోట దోమలు, ఈగలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీటివల్ల డయేరియా, డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. వర్షంలో తడవడం వల్ల దగ్గు, జలుబు వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రం ఉంచుకోవాలి.

– సరాబు సునీల్, కాళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు

పక్కా ప్రణాళికతో పట్టణాభివృద్ధి



డంపింగ్ యార్డు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణ అభివృద్ధి పై పక్కా ప్రణాళికతో దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం లోసరి రోడ్డులోని యనమదుర్రు గట్టు పైన చెత్త డంపింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెత్త ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలు అనుసరించి ప్రతి పట్టణంలో గత 20 సంవత్సరాలుగా భూమిలో నిక్షిప్తమైన లెగసి వ్యర్థాలను తవ్వి తీసి ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా మట్టిగా మార్చే ప్రక్రియను చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా 12 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాల లక్ష్యంగా మట్టిగా మార్చే ప్రక్రియ చేపట్టామని, దీని నిమిత్తం అయ్యే ఖర్చు మొత్తం రూ.96 లక్షలు సంబంధిత ఏజెన్సీకి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వ్యర్థాలు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ప్రాసెస్ అయిన తర్వాత వచ్చే మట్టి లాంటి మెటీరియల్‌ను ఖాళీ స్థలాల్లో డంపింగ్ చేసి పూడ్చుకోవడానికి ఉపయోగిస్తామన్నారు. ఇప్పటికే లెగసి వ్యర్థాల ట్రీట్‌మెంట్ ప్రారంభమైందన్నారు. అనంతరం నగరంలోని బీవీ రాజు పార్కును సందర్శించి అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. పార్కింగ్ ప్రదేశం, పార్కుకు వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రవేశ ద్వారాన్ని పరిశీలించి, ద్వారానికి ఆనుకుని ఉన్న తోపుడుబళ్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పార్కు కుడివైపు ప్రహరీ గోడకు ఆనుకుని వేసిన మట్టి, రాళ్లు, చెత్తను వెంటనే తొలగించి శుభ్రం చేయాలని, పార్కు స్థలం హద్దుగా ఇనుప రాడ్లతో హార్డిల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం గతంలో తాడేరు రోడ్‌లో డంపింగ్ యార్డ్ నిమిత్తం కొనుగోలు చేసిన 6.5 ఎకరాల భూమిని పరిశీలించి, డంపింగ్‌కు అడ్డంకిగా ఉన్న విషయాలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథరావు, అసిస్టెంట్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, తహసీల్దార్ రావి రాంబాబు ఉన్నారు.

అభివృద్ధి పథకంపై అవగాహన

అభివృద్ధి పథకం ద్వారా ఒనగూరే ప్రయోజనాలను పారిశ్రామిక యాజమాన్యం అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల యాజమాన్యాలతో క్లస్టర్ డెవలప్‌మెంట్ పథకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫొటో ఎగ్జిబిషన్



యూనియన్ బ్యాంక్‌లో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం: భయానక విభజన స్మరణ దినోత్సవాన్ని భీమవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను చీఫ్ మేనేజర్ సంగీత బ్యాంకు కస్టమర్లు, బ్యాంకు అధికారుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాకిస్తాన్ విభజన కోసం మత ప్రాతిపదికన ప్రజల్లో భయంకర ఆందోళనలు కల్పించి దేశంలో శాంతి భద్రతలను విఘాతం కలిగించారని అప్పుడు జరిగిన హింసాత్మక చర్యలకు ఎంతోమంది బలయ్యారని అలాంటి దుశ్చర్యలు ఎక్కడా జరుగకుండా దేశవ్యాప్తంగా శాంతి పథంలో ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు భయానక విభజన స్మరణ దినాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ నిర్మలాజ్యోతి, భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొండాడ రామ్మోహనరావు (రాంపండు), చెరుకువాడ రంగసాయి, కనుమూరి సత్యనారాయణ రాజు, గన్నాబత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిందువులపై దాడిని ఖండిస్తూ కాగడాల ప్రదర్శన



భీమవరంలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం: బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగులతున్న దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ మంగళవారం భీమవరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జువ్వలపాలెం రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన భీమవరం ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుంది. బంగ్లాదేశ్ లోని హిందువులపై దాడులను ఖండించాలని భారత్ మాతాకు జై అని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు, విశేష సంపర్క్ ప్రముఖ్ ఉద్దరాజు వేణుగోపాలరాజు, కొటికలపూడి ఫణికుమార్ బాబు, ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గరికిముక్కు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జువ్వలపాలెం పంచాయతీ షాపులకు వేలం

కాళ్ల: మండలంలోని జువ్వలపాలెం పంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న 12 షాపులకు మంగళవారం వేలం నిర్వహించారు. ఈఓపీఆర్డీ ఎంపీ భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి జి.కె శివరామరాజు సమక్షంలో నిర్వహించిన ఈ వేలం పాటలో 12 షాపులకు గానూ నెలకి రూ.1,19,500/- చొప్పున ఏడాదికి రూ.14.34 లక్షలకు పాటదారులు పాడుకున్నారు. మూడు సంవత్సరాలు కాలపరిమితి వరకు లీజు వర్తిస్తుందని అధికారులు తెలిపారు. గతంలో ఇవే షాపులు ద్వారా నెలకు రూ.20,500/- చొప్పున ఏడాదికి కేవలం రూ. 2.46 లక్షలు ఆదాయం వచ్చేదని, ఇప్పుడు ఏడాదికి సుమారు మరో 12 లక్షల రూపాయలు అదనంగా ఆదాయం వచ్చిందని తెలిపారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

కాళ్ల: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామస్థాయిలో భూములకు సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఈ నెల 16 నుంచి 31 వరకు కాళ్ల మండలంలో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ఈ.నాగార్జున మంగళవారం తెలిపారు. 16న జక్కరం గ్రామంలో, 17న కలవపూడి, 19న వేంపాడు, 20న ఏలూరుపాడు, 21న కోపల్లె, 22న కాళ్ళకూరు, 23న సీసలి, 24న కోలనపల్లి, 27న బొండాడ, 28న కాళ్ల, 29న పెదఅమీరం, 30న దొడ్డనపూడి, 31న ప్రాతాళ్ళమెరక గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యాలయాలవద్ద గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.

బయో డైవర్సిటీ అంశంపై విద్యార్థులకు పోటీలు

భీమవరం: ఏపీ స్టేట్ బయో డైవర్సిటీ బోర్డ్, ఏపీ ఎన్‌జీసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎస్‌సీహెచ్‌బీఆర్‌ఎం హైస్కూల్లో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను ఆగస్టు 15న కలెక్టర్ చేతుల మీదుగా అందించనున్నారని జిల్లా కోఆర్డినేటర్ వై.రవీంద్ర తెలిపారు. రోల్ ఆఫ్ యూత్ ఇన్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్ అనే అంశంపై నిర్వహించిన డిబేట్‌లో డి.మోషేకరణ్ (చెరుకువాడ జెడ్పీహెచ్ఎస్) ప్రథమ, కె.ఈశ్వరి (రాయకుదురు జెడ్పీహెచ్ఎస్) ద్వితీయ, కె.అయేష (కరుగోరుమిల్లి జెడ్పీహెచ్ఎస్) తృతీయ స్థానంలో నిలిచారు. ఎలోక్యూషన్‌లో టి.సుమ (మార్టేరు జెడ్పీహెచ్ఎస్) ప్రథమ, డి.మోషేకరణ్ (చెరుకువాడ జెడ్పీహెచ్ఎస్) ద్వితీయ, వై.లీలా కుమారి (రాయకుదురు జెడ్పీహెచ్ఎస్) తృతీయ స్థానంలో నిలిచారు. షార్ట్ ఫిల్మ్ మేకింగ్‌లో బెస్ట్ రోల్స్‌గా మార్టేరు జెడ్పీహెచ్ఎస్ తరఫున ఎస్‌కె.సాహిరిష, జి.వీణా శ్రీ, సతీష్ కుమార్, కె.సూర్యరెడ్డి ఎంపికయ్యారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భద్రతపై దృష్టి

నరసాపురం: స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం భద్రతపై దృష్టిపెట్టామని జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం ఆయన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులు భద్రత, అగ్నిప్రమాదాలు జరిగితే పరిస్థితి ఏంటి?విద్యుత్ వైరింగ్ ఎలా ఉంది? అనే అంశాలు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాయంలో అగ్నిప్రమాదం జరిగిన దృష్ట్యా అలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేశామన్నారు.ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని చెప్పారు.

అగ్నాస్త్రం తయారీపై అవగాహన

పెనుమంట్ర: వరిలో వచ్చే కాండం తొలుచు పురుగు నివారణ కోసం అగ్నాస్త్రం తయారీపై మంగళవారం జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మల్లిపూడి గ్రామ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారిణి కృపావతి మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని పండించడంతో అగ్నాస్త్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, దానిని రైతులు సొంతంగా చేసుకునే విధానాన్ని వివరించారు. 20 లీటర్ల ఆవు మూత్రం, 20 కిలోల వేపాకు, రెండు కిలోల పచ్చిమిర్చి, కిలో వెల్లులి, 5 కిలోలు పొగాకు కాడలతో మిశ్రమాన్ని తయారు చేసి రైతులకు తయారీ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు, ఐసీఆర్పీ సుబ్బలక్ష్మి, రైతులు దండు బుజ్జిపండురాజు, కృష్ణంరాజు, గుడిమెట్ల శ్రీరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్ళమ్మవారికి ఉండికి చెందిన ముదునూరి పద్మరాజు-విజయలక్ష్మి దంపతులు మంగళవారం ఎనిమిది గ్రాముల బంగారం సమర్పించారు. వారికి ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదం, రసీదును అందించారు. ముందుగా దాతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉత్సాహంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీలు

భీమవరం: భారతీయుల్లో దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను స్ఫూర్తివంతంగా నిర్వహించుకుంటున్నామని బీజేపీ నాయకుడు అరసవల్లి సుబ్రమణ్యం అన్నారు. భీమవరంలో మంగళవారం యువమోర్చ జిల్లా అధ్యక్షుడు కలిదిండి వినోద్ కుమార్‌వర్మ ఆధ్వర్యంలో పట్టణంలోని బీజేపీ కార్యాలయం నుంచి హర్‌ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ జాతీయ జెండాలను అందించారు. అనంతరం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాయిత సురేంద్ర, అడబల శివ, కృష్ణంరాజు, అడ్డగర్ల ప్రభాకర గాంధీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జాతీయ జెండా అందజేత

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని భీమవరం పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ ఎన్‌వీ సత్యనారాయణరాజు స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు)ను కోరారు. మంగళవారం అంజిబాబును క్యాంపు కార్యాలయంలో కలిసి జాతీయజెండా, కేంద్రమంత్రిత్వశాఖ నుంచి వచ్చిన లేఖను అందించారు.

ఆకివీడులో..

ఆకివీడు: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆకివీడు నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. స్థానిక వైఎస్సార్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద నుంచి మాదివాడ సెంటర్‌లోని గాంధీజీ విగ్రహం వరకూ భారీ త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కోరా రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షురాలు ముదునూరి వెంకట సూర్య నాగమణి, మండల అధ్యక్షుడు కట్రెడ్డి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల వద్ద ప్రత్యేక నిఘా



భీమవరంలో గస్తీ నిర్వహిస్తునన సీఐ కాళీచరణ్

భీమవరం: విద్యాసంస్థల వద్ద అకతాయిల వికృత చేష్టలను అరికట్టడానికి ప్రత్యేకంగా పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు భీమవరం టూటౌన్ సీఐ జి.కాళీ చరణ్ చెప్పారు. టూటౌన్ పరిధిలో ప్రధానమైన విద్యాసంస్థలున్నందున కళాశాల వద్ద ఆకతాయిలు గుమికూడి విద్యార్థులు, ఇతరులను వేధించకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పోలీసు సిబ్బంది సివిల్ దుస్తుల్లో ఉదయం, సాయంత్రం సమయాల్లో గస్తీ నిర్వహిస్తారన్నారు. వరుసుగా రెండు, మూడు రోజులు పాటు కళాశాలకు సంబంధం లేని వ్యక్తులుంటే వారిని గుర్తించి వారికి ముందుగా కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. కళాశాలలకు దగ్గరలో పార్కింగ్ చేసే వాహనాలు, వ్యక్తుల ఫొటోలు తీసి వారి వివరాలు సేకరిస్తామన్నారు. అకతాయిల తల్లిదండ్రులను పిలిపించి హెచ్చరిస్తామని దారికి రాకుంటే కఠిన చర్యలు తప్పవని కాళీ చరణ్ హెచ్చరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

భీమవరం: స్వాతంత్ర్యోద్యమంలో తమ ఆస్తులు, కుటుంబాలను వదిలి ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు భీమవరం గాంధీ కస్తూరిబా భవనంలో మంగళవారం జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధేయవాది డాక్టర్ ఎంఎస్ రాజు, వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజులకు సర్వోదయ పురస్కారాలు అందించారు. అలాగే విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వహించి జిల్లాస్థాయిలో విజేతలకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు, పెన్మెత్స రామ్మోహన్‌వర్మ, వేమూరి రాంబాబు, గాతల జేమ్స్, పట్టాభి, బుద్ధరాజు వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

PAPER PUBLICATION (Substituted service)

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhavan, Dabagardens, Visakhapatnam-530020

FROM - 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act. 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.832 of 2018 in OA No.682 of 2016
IDBI Bank, Bhimavaram Branch, West Godavari District
Versus
Sri Chitkela Srinivasa Rao & Others

To

(CD-1) Sri Chitikela Srinivasa Rao, S/o Parralu, D.No.4-56, Block-2, Kopalle, Kalla Mandal, West Godavari District.

Whereas in execution of Recovery Certificate Dated **06.03.2018** in **O.A.No.682 of 2016 for Rs.1,14,85,126/-** with future interest **@ 13%** p.a. with yearly rests from **21.06.2016** till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the *proclamation of sale* and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE - B : Property belonging to 2nd defendant Sri Rebba David Raju document No. 1050/2011 registered at Office of District Registrar, Gajwel, Medak District.
Vacant site in an area of 3146 sq.yds or Ac 0-26 cents guntas = 0-26 Hectors covered by R.S. No128/1 situated at Wargal Village, Wargal Mandal, within SRO of Gajwel, Medak district and **Bounded by: East:** Land of Vendor, **South:** 30 feet joint wide road, **West:** Land of vendor, **North:** Road.

SCHEDULE - C : Property belonging to 2nd defendant Sri Rebba David Raju document No. 249/2010 registered at Office of District Registrar, Bhimavaram
Vacant site in an area of 1113.2 sq.yds or 930.81 sq.mts or Ac 0-23 cents southern side out of Ac 0-25 cents on northern side out of Ac 1-63 cents on Southern side out of Ac 3-18 cents in R.S. No. 37 situated at Kopalle Village, within Kopalle Panchayati, within Kalla Mandal, within SRO of Bhimavaram, West Godavari district and **Bounded by:** East :Drainage Canal and Road. **South:** Land of Rebba David Raju. **West** : Land of Alluri Subba Raju, **North:** Land of Raju Export.

SCHEDULE - D : Property belonging to 2nd defendant Sri Rebba David Raju document No. 250/2010 registered at Office of District Registrar, Bhimavaram
Vacant site in an area of 1258.4 sq.yds or 1052.22 sq.mts or Ac 0-26 cents southern side out of Ac 0-51 cents on northern side out of Ac 1-63 cents on Southern side out of Ac 3-18 cents in R.S. No. 37 situated at Kopalle Village, within Kopalle Panchayati, within Kalla Mandal, within SRO of Bhimavaram, West Godavari district and **Bounded by: East** : Drainage Canal and Road. **South:** Land of Kanna Papamma. **West:** Land of Alluri Subba Raju, **North:** Land of Rebba David Raju

SCHEDULE - E : Property belonging to 3rd defendant Sri Kodali Naveen Rao document No 1051/2011 registered at Office of District Registrar, Gajwel, Medak District
Vacant site in an area of 3025 sq.yds or Ac 0-25 guntas = 0-25 Hectors covered by R.S. No128/1 situated at Wargal Village, Wargal Mandal, Medak district and **Bounded by:** East : Land of Vendor, **South:** Land of Vendor, **West**: Land of vendor, **North**: 30 feet joint wide road.

SCHEDULE - F : Property belonging to 1st defendant Sri Valluri Praveen under document No. 380/2011 registered at Office of District Registrar, Pedana.
Vacant site in an area of 500 sq.yds or 420 sq.mts near D.No. 4-155, in layout Plot No. 14 of Layout land 1111.11 sq yds out of Ac 4-04 cents comprising of Ac 0-01 cents, in R.S. No. 514/1 and Ac 4-03 cents in RS No. 514/3 situated at Arisepalli Village, within Arisepalli Grama Panchyat, Machilipatnam Manal, within SRO of Pedana, Krishna district and **Bounded by : East:** Site of Nadakuduru Nomu Prasad, **South:** 20 feet wide layout Road, **West:** site of Boddu Seshayya, **North:** Tallapalem Canal Bund Road.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 21st December, 2023).

(B.N.S.V.S.K.BANGARRAJU),
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam